
అయినవాళ్ళ అభిమానం వుంటే ప్రతిరోజూ పండగే! అది గుర్తించకపోతే పుట్టినరోజైనా దండగే!



# ఓ అమ్మగారి కథ

శ్రీమతి వాజరా

కిటికీలకు వ్రేళ్ళాడుతూన్న పలుచని లేత బోర్న్‌విటా కలర్ నిఫ్టెడ్ కర్టెన్లు ఫాను గాలికి అందంగా ఊగుతున్నాయి.

మంచంమీద అస్తవ్యస్తంగా పడుకుని వున్న ప్రసూన మనసుకూడా అలాగే ఊగుతున్నది.

అయితే మనసు ఊగేది గాలికి కాదు; రాత్రినుంచీ మనసుని అల్లుకొని వదలకుండా జోరీగల్లా ముసురుకొన్న ఆలోచన్లతో.

రాత్రి ప్రకాష్ కారులో ఎక్కుతూ కూడా చెప్పాడు. "ప్రసూనా! రేపు ఉదయం పదిగంటలకల్లా నీ ముందర ఉంటానోయ్. ఈలోపున దేవిగారికి పని ఉంటుందెలాగూ; కాబట్టి—నీ పనులు పూర్తయి నీవు తయారయ్యేసరికి నీ ఎదురుగా ఉంటాను. ఓ. కె."

నవ్వింది ప్రసూన.

"ఎందుకు నవ్వుతావు?"

పెదవులను మరింత అందంగా ముడిచి అన్నది. "మీ భార్యా భక్తికి!"

తీసిన డోర్ మీద చేయివేసి ఒక క్షణం అలాగే భార్య కళ్ళల్లోకి చూసిన ప్రకాష్ తలుపుని వదిలేసి కారుకు అటువైపున వున్న ప్రసూన దగ్గరగా నడుస్తున్నాడు.

"ష్? కారులో కూర్చుని బుద్ధిగా వెళ్ళిరండి. ఏయ్ రాములూ స్టార్ట్ చేయి." అంటూ మరింత చిలిపిగా నవ్వుతూ అతడి చేయిపట్టుకొని కారులో కూర్చోబెట్టి తలుపు వేసేసింది.

అతడు వెళ్ళిన దగ్గర్నుంచీ ఆలోచిస్తూనే ఉన్నది. •రేపు ఏం చేయాలి? ఏం చేయాలి?•

కానీ — ఎంత ఆలోచించినా ఈ సమస్యకు పరిష్కారమార్గం కన్పించటం లేదు.

వంటగదిలో నుంచి కేకలు విన్పిస్తున్నాయి. పాలమ్మి వచ్చింది కాబోలు,

"మామూలుగా పోసే పాలు చాలు మంగమ్మా." అంటున్నది లక్ష్మి.

"ఏంది? ఇయ్యాల కొత్తగా సెబుతుండావు? ఇయ్యాల అమ్మగోరికి ఎన్ని పాలు పోయాలో నీకంటే నాకే ఎక్కువ తెలుసు. బేగి పట్రా.... పెద్ద గిన్నట్టుకురా."

"చెబితే వినవు మంగమ్మా. నీకు మరీ నోరు ఎక్కువ-ఇవ్వాళ అమ్మగారికి వంట్లో బాగుండలేదు. అందుకని ఏం చేయటం లేదు." అంటున్నది ,లక్ష్మి.

దాని జవాబు విని నవ్వుకుంది ప్రసూన.

"ఎట్టెట్టా! రెండేళ్ళనాడు ఒంటిమీద తెలివి లేనంత జొరమొచ్చినా లేచి తిరిగారు. సాయంత్రపాలనుంచి సందడి మొదలయిపోనాది. ఏందట్టా సెబుతుండావు? అమ్మగోరికి అసలు ఏ(వయినాది? ఎక్కడుండారు సెప్పు. నేను సూస్తాను" అంటున్నది మంగమ్మ.

"ఒద్దొద్దు." ఖంగారుగా అంటున్నది లక్ష్మి. దాని గొంతుకలోని ఖంగారు వింటుంటే— బహుశా మంగమ్మ గబగబా

తలుపులు తీసుకుని లోపలకు వచ్చేయటానికి బయలుదేరి ఉంటుంది-అనుకుంది ప్రసూన.

"ఒద్దొద్దు. అమ్మగారి దగ్గరకు వెళ్ళబోకు రాత్రి నుంచీ వాంతులు చేసుకుంటున్నారు. అసలేమీ బాగుండలేదు."

"ఏఁవిటీ- వాంతులే? ఎట్టెట్టా? అయితే-అయి ఆ వాంతులే నంటావా?" దాని గొంతు తగ్గించినా శబ్దం మాత్రం తగ్గలేదు.

దాన్ని ఎట్లాగయినా పంపించేయాలనే ఆరాటంలో విసుగ్గా అన్నది లక్ష్మి. "ఆఁ-అయ్యేలే గానీ. ఇంక వెళ్ళు."

"అబ్బో! అయితే ఇయ్యాల ఇంకా పెద్ద పండుగ అమ్మగోరికి."

ఉలిక్కిపడింది ప్రసూన. 'ఇహ దీని నోటికి అడ్డు వుండదు.'

"రేపు ప్రొద్దున ప్రసూనమ్మ గోరికి బాబు పుట్టేడు" అని కూడా చెప్పేస్తుంది అనుకున్న లక్ష్మి—అబ్బే! అదికాదులేగానీ-నువ్వెళ్ళు. నాకు పని ఉన్నది. అమ్మగారికి ఇంకా కాఫీ ఇవ్వలేదు" విసుక్కుంటున్నది.

* * *

ఏడు గంటలయింది.

అయినా ప్రసూనకు లేవాలన్పించటం లేదు.

క్రితం సంవత్సరానికీ. ఈ సంవత్సరానికీ ఎంత తేడా! అవునుమరి! ఒకటా, రెండా—మూడు వందల అరవై నాలుగు రోజులు జరిగిపోయాయి కదా!

క్రొత్త కాలెండరు క్షణక్షణమూ ఎగురుతూ ప్రసూన మనసును సవాలు చేస్తున్నది.

గోడ మీద జనవరి నెలనూ, ఒకటో తేదీనీ గుర్తుచేస్తున్న డేట్ బోర్డును చూస్తున్న కొలదీ ప్రసూన మనసు రెపరెపలాడుతున్నది.

ప్రతి జనవరి నెలా ఒకటో తేదీ నిజంగా ప్రసూనకు ఒక పండుగ రోజు! కాని, ఇవ్వాళ ఆమె మనసులో - ఏదో వెలితి?

ప్రతి ఏడూ ఈ సరికల్లా తల స్నానం చేసి తల్లి తండ్రుల ఫొటోల వద్ద నమస్కారంచేసి, కొత్త బట్టలు కట్టుకొని పూజ చేసేది. ఎనిమిది గంటలకు ఏమేమి వండాలో మామ్మకూ, లక్ష్మికీ చెప్పి ఫోను దగ్గర కూర్చునేది.

ఫ్రెండ్సందరకూ ఫోనులు చేసి చెప్పేసరికి దాదాపు పదిగంటలయిపోయేది. అప్పుడు లేచి చిక్కు తీసుకొని బారెడు వెంట్రుకలను జడగా మార్చేసరికి ప్రకాష్ వచ్చేస్తాడు.

ప్రకాష్‌కు కూడా ఎన్నేళ్ళుగానో ఉన్న అలవాటు-అది! ప్రతి జనవరి ఒకటో తారీఖున ఉదయాన్నే తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకొని పది, పదకొండు కల్లా మద్రాసుకు వచ్చేస్తాడు.


ఆ మధ్యాహ్నం భార్యా భర్త లిద్దరూ కలిసి భోజనం చేస్తారు. మూడు గంటల నుంచీ ఎవరి ప్రోగ్రామ్స్ వారివి. ప్రకాష్ కాస్మాపొలిటన్ క్లబ్బులో మెంబరు. అతడు అక్కడకు వెళ్ళిపోతాడు.

ప్రసూన డాబాపైన, తోటలోనూ, ముందర వరండా, బాల్కనీ, హాలూ-అన్నీ శుభ్రం చేయించి, నీట్‌గా సర్దించి, అక్కడక్కడా టేబిల్స్ వేయించి, కుర్చీలవీవేసి-అన్నీ సర్దించేస్తుంది.

ప్లేట్స్ అన్నీ తుడిపించి, స్వీట్స్ సర్ది, గ్లాసులూ, కప్పులూ — అన్నీ కడిగించి — నీట్‌గా అమర్చేస్తుంది. అయిదున్నరకల్లా స్నానం చేసి రెడీ అవుతుంది. అప్పటి నుంచీ ఒక్కొక్కరుగా వస్తూన్న స్నేహితులందర్నీ ఆహ్వానించుకుంటుంది.

ప్రసూనకు చాలామంది స్నేహితులున్నారు. ఒకసారి స్నేహపూర్వకంగా చేతులు కలిపిందీ అంటే—మరి జన్మలో వాళ్ళను మర్చిపోదు.

ప్రసూన ఇండియన్ బ్యాంకులో పని

THE INSTITUTE OF ENGLISH STUDIES
ఆంగ్ల భాషాబోధక సంస్థ,
17, మొదటి మెయిన్‌రోడ్డు, లేక్ ఏరియా,
నుంగంబాకం, మదరాసు-600 034
(వళ్లువరుకోటము ప్రక్కన)
WHAT CANNOT BE ACHIEVED BY SYSTEMATIC EFFORT?
ప్రయత్నమువలన ఫలించని పనులున్నవా?
16 ఏండ్ల వయస్సునకు పైబడినవారు
ఒకే సంవత్సరములో

కోయదాన్ని, కొండజాతి కోయదాన్ని, కొంచెమే చదివిన నన్ను అతడు పెండ్లాడుటకు ఒప్పుకొనునా? నా చేతి విద్యారేఖ ప్రకాశించుచున్నదా? బాగుగా ప్రకాశించుచున్నదా? యువతీ! ఆంధ్ర యువతీ! నిజముగా మంచి కాలము, మంచివేళ పంచాంగములో లేదు. విద్యారేఖ, ధనరేఖ, హస్తమునందులేవు. అవి ప్రయత్నముయొక్క ఫలములు. తక్కువవిద్యను ఎక్కువచేయుటకు ప్రయత్నించుము. ఇపుడే ప్రయత్నించుము. అతనికే పాఠములు నేర్పునంతటి నేర్పు నొందుము. నీ పలుకులనతడు ఆలకించును. వశీకరణమంత్రముచేనతనిని నీవు లొంగదీసుకొనెదవు. నీవు ఊదు నాగస్వరమునకు అతడు బుట్టలోని పామువలె నగును. ఇది పెద్దల సందేశము. తప్పక ఫలించును.
G. SHANMUGASUNDARAM
విశ్రాంతి సమయములో
ఆంగ్లములో
సంభాషించుటకును, పరిచయముచేసికొనుటకును, తపాలా ద్వారా
ప్రారంభమునుండి కాని - లక్ష్యలక్షణ పరిశోధన పద్ధతిలోకాని
ఇంగ్లీషు
నేర్చుకోవచ్చును.
ప్రారంభించు క్రొత్త తరగతులగూర్చి నేరుగా వచ్చికాని, 20 పైసల తపాలాబిళ్లతో లేఖను వ్రాసికాని పూర్తి వివరములను తెలిసికొనండి. వెంటనే చేరండి.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం. అంగము చిన్నదై అవపర కాలమందు అసంతృప్తి. శుక్లనష్టము. నపుంసకత్వము. హెర్నియా. చర్మవ్యాధులు. పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును.
వరిబీజము(బుడ్డ). మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.
డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

కమలా ట్రేడర్స్ (రిజిష్టర్డు)
"స్పెషల్ మినీ పజిల్ నెం-2"
సీతాఫలమండి(P.o). సికింద్రాబాద్-500361.
గెల్చుకోండి రూ. 800/-లు
1 కూపను రూ. 1/-: 10 కూపన్లు రూ. 8/-.
ముగింపు : 10-1-78 ఫలితం : 17-1-78
'జ్యోతి' వైలీలో

| | | | లు

గడిలోని 'చిత్రం' పేరు కరెక్టుగా తెల్ల కాగితంపై వ్రాసి, ప్రవేశ రుసుము M. O. లేదా I. P. O. ద్వారా పంపి, ఫలితములకు, "స్పెషల్ మినీ పజిల్ నెం-3" కు 40 పైసల స్టాంపులు పంపండి. సీలుచేయబడిన కీ సొల్యూషన్‌కు సరిచూడబడును. మేనేజుమెంటువారిదే తుది నిర్ణయం.

● మా ఆఫీసుకు చేరిన అన్ని కూపన్లకూ 11-1-78 న డ్రా తీయబడును. లక్కీ కూపనుకు రూ. 50/- ప్రత్యేక నగదు బహుమతి ఇవ్వబడును. విజేతకు టెలిగ్రాం ద్వారా తెలుపబడును.

23-12-77 వీక్లీ లో అనివార్య కారణంగా ప్రకటించలేకపోయాము.

ఉచితము! ఉచితము!
తెల్ల మచ్చలు
మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పొందండి.
LALIT AYURVEDIC PHARMACY (AJ)
P. o. Katri Sarai (GAYA)

చేస్తున్నది. ఆమె భర్త ప్రకాష్ పెద్ద బిజినెస్ మాగ్నెట్ ప్లస్ ఒక ప్రైవేటు సంస్థకు అధికారి.

నిజానికి ప్రసూనకు ఉద్యోగం చేయాల్సిన అవసరంలేదు. పెద్ద బంగళా, రెండు కార్లూ, అయిదుగురు నౌకర్లూ, ఎంత ఖర్చు పెట్టినా తరగని ఆస్తీ - కానీ, ప్రసూనకు ఒకటే లోటు! ఆమెకు పెళ్ళి అయి దగ్గరగా ఎనిమిదేళ్ళు అవుతూన్నా - ఇంకా పిల్లలు కలగలేదు.

ప్రసూనకు పెళ్ళికాక ముందు ఉద్యోగం చాలా అవసరం? పెళ్ళి అయిన క్రొత్తలో దాన్ని ఎందుకులే మానటం - అని కాలక్షేపానికి చేసింది. కాని, ఇప్పుడు మళ్ళీ అవసరానికే చేస్తున్నది.

ఇంట్లో ఒంటరితనమూ, ఆ ఒంటరితనంలోంచే పుట్టుకు వచ్చే దిగులూ, ఆ దిగులులోంచే పుట్టుక వచ్చే చిరాకూ, ఆ చిరాకు కలిగించే ఘర్షణలూ— ఇష్టంలేక, మనసుకు కావల్సినంత పని ఉండాలనే- ఉద్యోగం చేస్తూనే ఉన్నది.

భర్త స్నేహితుల భార్యలూ, తన తోటి ఉద్యోగులూ. తనతో చదువుకుని ఇదే ఊరిలో పెళ్ళిళ్ళు చేసుకుని స్థిరపడిపోయిన స్నేహితులూ-అందరూ కలిసి చాలామందే ఉన్నారు.

పెద్దలూ, పిల్లలూ — అందరూ కలిసి దాదాపు రెండు వందలమందిదాకా వస్తారు.

అందరకూ మంచి ఉపాహారం పెట్టి, టీ ఇస్తుంది ప్రసూన.

మంచి మంచి రికార్డులు వేసుకుని వింటారు, కొంతమంది టి. వి. చూస్తుంటారు. ఇంట్రెస్టు వున్న మరి కొంతమంది చెస్, పేక, కారమ్స్ ఆడుకుంటారు. ఇవేవీ పట్టనివాళ్ళు గ్రూపులు గ్రూపులుగా కబుర్లు చెప్పుకుంటుంటారు.

అలాగ ఎనిమిది, ఎనిమిదిన్నర వరకూ అందరూ సరదాగా గడిపి, ఆ తర్వాత ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోతారు.

ఇది—ఈనాటి అలవాటు కాదు! ప్రసూన పుట్టింది జనవరి ఒకటి 1947 న. అందువల్ల 1948 జనవరినుంచీ ప్రతి సంవత్సరమూ ఆమె తల్లితండ్రులు తమ తమ స్నేహితులనూ, అదే ఊరిలో ఉన్న బంధువులనూ పిల్చేవారు, ఉన్నంతలో ఆనందంగా గడుపుకునేవారు. అందునా ఒక్కతే కూతురు!

ప్రసూన కాస్త పెరిగాక తన స్నేహితులు అదీ ఆడవారిని మాత్రమే పిల్చేది.

ఇంకాస్త పెరిగాక పుట్టిన రోజులుగా పిలవటం మానేసి - జనవరి ఒకటన "జస్ట్ గెట్ టుగెదర్" అన్నట్లుగానే పిల్చి సందడి చేసేది.

ఆమె స్నేహితులకూ అలవాటయిపోయింది జనవరి ఒకటిన ఆటోమేటిక్‌గా అందరకూ గుర్తుకొచ్చేసేది.

స్నేహితులయినంత మాత్రాన అందరూ ఒకే అభిరుచి గలవాళ్ళు అయిఉండరు కదా! ఒక్కొక్కరిదీ ఒక్కో రకమైన మనస్తత్వం! బట్—"అవేవీ స్నేహానికి అడ్డురావు" అనేది ప్రసూన అభిప్రాయం! అంతే కాదు—ఆవిడగారి విందుకు వచ్చే వారిలో పదేళ్ళ పిల్లలూ, పదహారేళ్ళ పడుచుల దగ్గర్నుంచీ అరవయ్యేళ్ళ ముసలివారి వరకూ వుంటారు! కారుల్లో వచ్చే వారూ, బస్సుల్లో వచ్చేవారూ, నడచి వచ్చే వారూ - అనేక అంతరాల తేడాల వారూ వున్నారు! పట్టుచీరల దగ్గర్నుంచీ పాతిక రూపాయల నూలు చీరలు కట్టే వారూ వున్నారు! కానీ - అందరనూ సమాన దృష్టితో చూసి - చిరునవ్వుతో, మంచి మనస్సుతో అందర్నీ పలుకరించి తృప్తిపరచే విశాలహృదయమూ ఉన్నది ప్రసూనకు. అందుకే ఆమె ఏర్పరిచే ఈ పార్టీకి ప్రతి ఒక్కరూ తప్పకుండా వస్తుంటారు.

పుట్టినరోజు అంటే ప్రెజెంటేషన్ల గొడవేకాకుండా, ఇంకా ఇంత వయసు వచ్చాక ఈ ముచ్చట్లేమిటని నవ్వుతారేమో అని భయం కూడా ఉన్నది ప్రసూనకు. అందుకే "జస్ట్ మీట్" అనేది.

ఈ పద్ధతి చాలామందికినచ్చింది. సామాన్యంగా ఇళ్ళల్లోని ఆడవాళ్ళు కలుసుకొనేది పెళ్ళిళ్ళకూ, పేరంటాలకూ, చావులకూ: అవి ఎప్పుడూ జరగవు! రేర్‌గానేవుంటాయి! అలాంటిది "ప్రసూన పుణ్యమా అంటూ ఏడాది కోసారి అందరూ కలుసుకుంటున్నాము" అనేది చాలా మంది అభిప్రాయం!

కాని.... కాని.... దానికి ఒక అవరోధం ఏర్పడింది. అదేమిటంటే....

క్రితం సంవత్సరం ఫోను చేసినపుడు ప్రసూనకు ఎంతో దగ్గర స్నేహితురాలు కొంత క్రిటికల్ మాట్లాడింది. "ఏమిటీ పార్టీలూ, గొడవలూనూ! పిచ్చా, వెర్రా! ఎందుకనవసరంగా అంత డబ్బు ఖర్చు పెట్టడం! హెచ్చుగానీ! మా వారుకూడా అన్నారు. "వేలంవెర్రి?" అని, అంటూ ఇంకొంత విమర్శనాత్మకంగా మాట్లాడేసరికి అసలు ఈ సంవత్సరమే విరమించుకుందామా అని అన్పించింది.

కాని, అప్పటికే కొంత మందికి ఫోన్ చేసేయటం వల్లా. ఏర్పాటులన్నీ వేస్ట్ అవుతాయికనుకా-అనీ మనస్సును నొక్కి పెట్టింది.

ఇంతవరకూ అందరూ అలా కలుసుకోవటానికి ఎంతో ఉవ్విళ్ళూరుతున్నారు అని అనుకుంటోందే కానీ, ఇలాటి విమర్శలు కూడా వున్నాయి - అని అసలు తలంచనే లేదు.

"తను నాకెంతో దగ్గరగా వుంటుంది కాబట్టి,మనసులోని మాట బైటకు అన్నది! ఇలాగే అనుకునేవాళ్ళు ఇంకెంతమంది వున్నారో! అనేది ప్రసూన మనసులో బాగా చోటు చేసుకుంది.

దాని ఫలితమే ఈ సంవత్సరం ప్రసూన ఏడున్నర అయినా ఇంకా మంచం దిగక పోవటం!

ఏమైనా సరే; — ఈ అలవాటును మానేయాలి! సంవత్సరానికోసారి దీపావళి కన్నా సంతృప్తిగా జరుపుకుంటూన్న ఈ పండుగను మర్చిపోవాలి! ప్రతిరోజూ ఒక యంత్రంలా గడిపే తన ఒంటరి జీవితంలో అత్యంత హుషారును నింపి. సంవత్సరానికి సరిపడా వుత్సాహాన్ని అందించే ఈ రోజును మూసేస్తాను!

అవును!

సంతోషం. సరదా అనేవి మనసులో వుంటాయి కానీ. కార్యాలలో కాదు! స్వతహాగా వుండాలికానీ. ప్రేరేపణ ఎన్నాళ్ళు!

టట్........ ఇలా పడుకుని ఆలోచిస్తూంటే మనసు ఉయ్యాల ఊగుతూనే వుంటుందిగానీ స్థిరత్వాన్ని సంపాదించు కోదు!

చటుక్కున మంచం దిగింది. గది బయటకు వచ్చింది.

లక్ష్మి నవ్వుతూ కాఫీ తెస్తున్నది.

"లక్ష్మీ! అందరినీ పనులు త్వరగా పూర్తి చేసుకోమను. ఘూర్కాను ఎక్కడకూ వెళ్ళొద్దని చెప్పు. అందరమూ కలిసి బయటకు పోదాము."

"మేం కూడానా అమ్మగారూ?"

"అవును! అందరమూ కలిసివెళ్దాం."

దాని ముఖంలో కొండంత సంబరం!

* * *

గడియారంలో గంట పదకొండో సారి మ్రోగుతూండగా కారు హారన్ విన్పించింది.

ప్రకాష్ స్నానం చేసి. తిరుపతి ప్రసాదాన్ని దేవుని ముందు వుంచి నమస్కారం పెట్టుకున్నాడు. ఆ తర్వాత ప్రసాదాన్ని అందరికీ పంచిపెట్టాడు. అతనికి ముఖ్యమయిన స్నేహితులకు డ్రైవర్‌తో పంపించాడు.

"ఊఁ—ఇంక ఏమిటోయ్ మన ప్రోగ్రామ్స్?" సోఫాలో కూర్చుంటూ అన్నాడు.

"ఈ ఒక్క సంత్సవరమూ మీరు క్లబ్బుకు వెళ్ళటం మానేయండి."

"అదేమిటి? నాకు కూడా చీరకట్టి మీ ఆడవాళ్ళతో జాయిన్ చేస్తావా ఏమిటి?"

"ఛీ! అవేం మాటలండీ! అదేంకాదు! అసలు ఇవ్వాళ మా ఆడవాళ్ళెవరూ రావటంలేదు. మనం నాలుగ్గంటలకు బయలుదేరి బీచ్‌కి వెళ్దాం. అక్కణ్ణుంచి సాయంత్రం ఏదైనా పిక్చర్ చూసి ఇంటి కొచ్చేద్దాం."

ఆశ్చర్యంగా చూశాడు ప్రకాష్.

"ఏమిటోయ్? ఏం జరిగింది?"

"ఛ....ఏం జరగలేదు. ఏమిటో నాకెవర్నీ పిలవాలన్పించటం లేదు."

"అలవాటయిన నీ ఫ్రెండ్సు పిలవకపోయినా వచ్చేస్తారేమో!

"అందుకే ఇంటికి తాళం పెట్టి. పనివాళ్ళను కూడా తీసుకెళ్దాం."

ఇంతలో ఫోన్ మోగింది. గబుక్కున తీయబోయిన ప్రకాష్‌ను ఆపేసింది ప్రసూన. లక్ష్మి వచ్చి మాట్లాడుతోంది. "అమ్మగారు లేరమ్మా. ఏదో ఊరికి వెళ్లారు." అని చెబుతోంది.

ఆశ్చర్యంగా చూశాడు ప్రకాష్.

"ఏమిటి - నిజమేనా?"

"అబద్ధం అనుకుంటున్నారా?"

"అయితే - ఏదో వుంది! నువ్వు చెప్పటంలేదు. దాస్తున్నావు!"

"నా తలకాయ వుంది! ఏం లేదుగానీ— అసలు ఇవ్వాళ నా పుట్టిన రోజుకదా! ఇంత వరకూ మిమ్మల్నెపుడూ అడగనిది ఇవ్వాళ అడుగుతాను. అది మీరు తీర్చాలి."

"ఓయస్! తప్పకుండాను. ఏం కావాలో చెప్పండి దేవిగారికి.

"ఇప్పుడు మనం బయటకు వెళ్ళాలి!

"మీరు నాకో చీర కొనిపెట్టాలి?"

"వ్హాట్ ఎ వండర్! ఊఁ—ఇంకా?"

"ఆ తర్వాత నాకు కోన్ ఐస్ క్రీమ్ కావాలి."

"ఇవ్వాళ డెఫినెట్‌గా బే ఆఫ్ బెంగాల్‌లో సైక్లోన్ స్టార్ట్ అవుతుంది."

"ఛీ! పొండి...."

★

ఉచితము ఉచితము ఉచితము

తెల్ల మచ్చలు

మా వైద్యము ద్వారా తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. మా వైద్యము ఎంత సఫలమైనదో పరీక్షచేసి చూడండి. రోగ వివరములు మాకు వ్రాసి ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా తెప్పించుకోండి.

తెల్ల వెంట్రుకలు

పోగద్త కాదు, మా ఆయుర్వేద తైలము వాడుటవలన వెంట్రుకలు తెల్లబడుట ఆగిపోయి సమూలంగా నల్లగా మార్చును. ఈ తైలము మెదడు మరియు కండ్ల బలహీనతలకు లాభదాయకమైనది. వేలమంది ప్రజలు దీనిని వాడి, లాభము పొంది యున్నారు. ఒక సీసా. వెల రు. 10/— 3 సీసాల వెల రు. 28/—పోస్టేజి అదనం.

MRITYUNJAY SUDHA OWSHADHALAYA,
(A.J) (P.o) Katrisari (Gaya)

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!